

ఘనంగా యోగా దినోత్సవం

నవ తెలంగాణ -మిడ్జిల్

ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని సెంట్ మేరీస్ హై స్కూల్‌లో బుధవారం ఘనంగా యోగాదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు రామాంజనేయులు మాట్లాడుతూ.. యోగాతో ఏకాగ్రత పెరిగేకొద్దీ ఎక్కువ జ్ఞానాన్ని అర్జించవచ్చని ఏకాగ్రతకు యోగనే ఏకైక మార్గమని అన్నారు. అనంతరం యోగాసనాలప్రయోజనాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఏపీవో రాజేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, తిరుపతి, బరిగెల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, లాలు, రఘు, వాసుదేవ్, రామకృష్ణ, అంజి, అరవింద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సేవ్‌సాయిల్‌కు మంత్రి శ్రీనివాస్ గౌడ్ మద్దతు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సేవ్ సాయిల్ (మట్టిని కాపాడాలని ఉద్దేశంతో) కోసం ఉత్తర ప్రదేశ్ లోని లలిత్ పూర్ నుంచి కోయింబత్తూర్ వరకు వివిధ రాష్ట్రాల మీదుగా సుమారు 30 వేల కి. మీ మేర సైకిల్ యాత్ర చేపట్టిన యూపీ కి చెందిన మోహిత్ నిరం జన్‌ను మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. మట్టిని కాపాడటం మనందరి బాధ్యత అని మంత్రి తెలిపారు. గత ఏడాది నవంబర్ 16వ తేదీన లలిత్ పూర్ నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర బుధవారం మహబూబ్ నగర్ చేరుకునే వరకు సుమారు 6 వేల కి.మీ. దాటిందని మో హిత్ మంత్రికి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న మోహిత్ ప్రయత్నం చాలా గొప్పదని మంత్రి అభినందించారు.

పాలమూరువైపు.. ప్రముఖుల చూపు

- ప్రధాని, సీఎం సైతం ఇక్కడి నుంచే పోటీ చేస్తారని ప్రచారం
- అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్న పార్టీలు
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ఇప్పటికే ప్రచారంలోకి
- సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్న బీఆర్ఎస్ ధీమా

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ మరోసారి విజయంతో హ్యాట్రిక్ సాధించాలని చూస్తోంది. రెండు పర్యాయాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పట్టుదలతో విజయం సాధించాల ని తహ తహలాడుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హిందూ ఎజెండాతో గద్దెనెక్కి విభజన రాజకీయా లు చేయాలని చూస్తోంది. అయితే ప్రధాన రాజకీయ పార్టీలు తమ కేంద్ర, రాష్ట్ర నాయకులను రంగంలో దింపి తమ సత్తాచాటాలని చూస్తున్నాయి. అదేజరిగితే... ఈసారి పాలమూరు రాజకీయాలు రస వత్తరంగా మార నున్నాయి. నాయకులు ఈసారి మహబూబ్‌నగర్ నుంచి బరిలో దించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ప్రధాని మోదీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి పోటీచేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. గతంలో ఇక్కడి నుంచి ఎంపీగా పోటీచేసి గెలిచిన సీఎం కేసీఆర్ సైతం మరోసారి మహబూబ్‌నగర్ నుంచి పోటీచేస్తారనే ప్రచారం ఉంది. మారుతున్న రాజకీయ పరిస్థితులను చూస్తే.. జిల్లాలో మూడుపార్టీల మధ్య పోటీనెలకొనే అవకాశాలు ఉన్నా.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు అత్యధికంగా ప్రజా పునాది ఉంది. బీజేపీ పోటీ నామ మాత్రంగానే ఉంటుంది. గెజిటెడ్ ఉద్యోగుల సంఘం



నాయకులుగా తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన జేఏసీలో కీలకంగా పనిచేసిన నాయకులు శ్రీనివాస్‌గౌడ్ నేడు ఆబ్కారి, క్రీడల శాఖా మంత్రిగా ఉన్నారు. వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఉంటాయని ఆయన విశ్వసిస్తున్నారు. ము ఖ్యంగా ఉమ్మడి జిలాల్లో ఎక్కడాలేని విధంగా ఈ నియో జక వర్గంలో అభివృద్ధి జరిగిందనే ప్రచారం చేసుకుంటు న్నారు. గతంతో పోల్చితే అభివృద్ధి జరిగినా జరగాల్సిన అభివృద్ధి ఇంకా ఉందని కాంగ్రెస్ వంటి పార్టీలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఈ సారి మళ్లీ బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కే టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌గా ఉన్నా... నాయకత్వ కొరత ఉంది. ద్వితీయ శ్రేణి నాయకులను ఎదిగించుకోవడంలో పార్టీ పూర్తిగా విఫలం చెందారు. ఇక్కడి నుంచి డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ఓబేదుల్లా కొత్వాల్ గతంలో అనేక పర్యాయాలు పోటీచేసి ఓడిపోయారు. మరోసారి పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన సంజీవ్ ముదిరాజ్ దశాబ్దం కాలంపాటు కాంగ్రెస్ సేవలు అందిస్తున్నారు. కాంగ్రెస్ అదీష్టానంతో మంచి సఖ్యత ఉంది. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో బీసీ సామాజికవర్గం అధికంగా ఉంటుంది. అందులో ముదిరాజ్‌లు బలంగా ఉంటారు. అందుకే సంజీవ్ ముదిరాజ్‌లకు అవకాశం ఇస్తే... గెలుస్తారనే ప్రచారం ఉంది. బీజేపీ నుంచి గతంలో ఎమ్మె ల్యేగా పనిచేసిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పోటీ చేస్తారనే ప్రచా రం ఉంది. ఇంకా మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, ఎన్‌పీ వెంకటేష్, పి చంద్రశేఖర్‌లు పోటీ పడతారని తెలుస్తోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎన్‌పీ వెంకటేష్ అయితే గట్టి పోటీ ఇస్తారని తెలుస్తోంది.

వామపక్షాలు కీలకం

జిల్లాలో జరిగే ఎన్నికల్లో వామపక్షాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఒకటి రెండు శాతం ఓట్ల తేడాతో గెలిచే అవకాశం ఉన్న చోట్ల సీపీఎం, సీపీఐ, న్యూడెమక్రసీల ఓట్లు కీలకం కానున్నాయి. మత తత్వ పార్టీలకు వ్యతిరేకంగా వీరి నిర్ణయం ఉండబోతుంది. వీరు వివిధ చోట్ల గెలుపోటములు నిర్ణయించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి, మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాల్లో వీరి ఓట్లు కీలకం కానున్నాయి.

నేడు జీపు జాతను జయప్రదం చేయండి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన జీపు జాతర 22వ తేదీన జిల్లాకు చేరుకుంటుందని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లాప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోరారు. బుధవారం ఐసీడీఎస్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీ యూ అనుబంధ సంఘం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన జీప్‌జాత గురువారం దేవరకద్ర ప్రాజెక్టులో మధ్యా హ్నం ఒంటిగంటకు సభ జరుపుకొని, మధ్యాహ్నం మూడు గంటలకు మహబూబ్నగర్ మున్సిపల్ టౌన్ హాల్‌కు చేరుకుంటుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు పద్మ ఆధ్వ ర్యంలో ఈ జీపు జాత కొనసాగుతుందని వారు తెలిపారు. ఐసీడీఎస్‌లో ప్రభుత్వమే నిర్వహించాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్‌కు తగ్గించిన నిధులను పెంచాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ సిబ్బందికి గ్రాట్యూటీ, పెన్షన్ ఇవ్వాలని వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఐసీడీ ఎస్‌ను పకడ్బందీగా పేదపిల్లల అభివృద్ధి కోసం రక్తహీనత అరికట్టుటకోసం పోషకాహారం అందించుటకు రకరకాల పేదల పిల్లలకు సేవలు అందించుటకు ఏర్పాటు చేసిన ఐసీడీఎస్‌ను సక్రమంగా నిర్వీర్యప రచుటకు ప్రైవేటీకరించాలని, స్వచ్ఛందసంస్థలకు అప్పగించాలనే కేంద్ర బీజేపీ ప్రభుత్వంతన వైఖరిని మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. జీపుజాతకు అనుమతి ఇవ్వాలని టీచర్లు హెల్పర్లు పాల్గొనే రకంగా చూడాలని కోరుతూ ఇన్చార్జ్ డీడబ్ల్యూవో జ్యోతి మేడానికి, ఐసీడీఎస్ సూపర్డెంట్ అరుంధతి, యాదయ్యలకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్‌సార్‌కు నివాళి



నవతెలంగాణ -మిడ్జిల్

బుధవారం మండలంలోని వల్లభరావ్‌పల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖబాలు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సీఎం కేసీఆర్‌కు వెన్నుదన్నుగా నిలిచి ఉద్యమం నడిపిన గొప్ప సంఘసంస్కర్త జయశంకర్ సార్ అని ఆయన సేవలను కొనియాడారు. సర్పంచ్‌లు నాగమ్మ, సాయిలు, సంయుక్త రాణిజైపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనువాస్ గుప్త, మార్కెట్ డైరెక్టర్లు కాడయ్యవీరారెడ్డి మండల నాయకులునవీన్ చారి, చంద్రమౌళిగౌడ్, శ్రీనివాసచారి, అంజయ్య కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రం బీసీ కాలనీలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడికిళ్లశ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పట్ల, అసమానతలపై ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌సార్ తీవ్రంగా పోరాటం చేశారన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సీఎం కేసీఆర్‌కు వెన్నుదన్నుగా నిలిచి ఉద్యమం నడిపిన గొప్ప సంఘ సంస్కర్త జయశంకర్ సార్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిడికిళ్లశ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, బీసీసేన నియోజకవర్గ అధ్యక్షుడు కొత్ర శ్రీనివాస్, భాస్కర్, మధు పరమేష్, చెన్నయ్య పాల్గొన్నారు.



కందనూలులో..

ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ- రాజాపూర్

మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామములో కటేపాగా చిన్నమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డికి తెలిపిన వెంటనే వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించి అంత్యక్రియల కోసం రూ.5వేల ఆర్థిక సాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, శ్రీను, యాదగిరి, బాబా, రవి, భగవంతు, రవి, శేఖర్ బీఆర్ఎస్ పార్టీనా యకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రెండోవిడత దళితబంధు పంపిణీ చేయాలి

నవ తెలంగాణ- మిడ్జిల్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన దళితబంధు పథకం దళితులందరికీ రెండో విడత పంపిణీ చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం విడతల వారీగా ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇస్తామని చెప్పి కేవలం నియోజకవర్గనికి మొదటి విడతగా వందమందికి మాత్రమే ఇచ్చి రెండో విడత ఇవ్వకుండా ప్రభు త్వం కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు లాగానే దళితబంధు దళితులందరికీ ఇవ్వాలని కాలయాపన చేస్తూ దళితబంధు పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమిలేని దళితులందరికీ రూ. 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక సహాయం అందించండి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



సార్ నా పేరు కె నవీన్ మా నాన్న పేరు నరసింహ తమ సొంత గ్రామం మల్యాపూర్, కోయిల్‌కొండ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా తమది నిరు పేదకుటుంబం, అమ్మనాన్న వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. తమది రెక్కాడితే గానిడొక్కనిండని పరిస్థితి. తాను జాతీయస్థాయిలో టార్గెట్‌బాల్ ఆటలో ఎంపికయ్యాను. ఈ ఆట హర్యానలో నిర్వహిస్తున్నారు. సుదూర ప్రాంతంలో జరిగే ఆటకు వెళ్లలేక ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్నాను. ఎవరైనా తనకు మనుసున్న ఎవరైనా సాయం చేయాలని కోరుతున్నాను. ఫోన్ పేనెంబర్ 7799411496 ఆర్థిక సాయం చేయగలరని మనవి చేస్తున్నాను.

ఘనంగా తెలంగాణ ఆధ్యాత్మిక ఉత్సవాలు



నవతెలంగాణ -బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మండల కేంద్రంలోని హనుమన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, భజన బృందం సభ్యులు భజన కీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్‌నాయక్, వైస్‌ఎంపీపీ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ రాంబాయి, ఎంపీడీవో లక్ష్మీ దేవి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య, ఎంపీవో వెంకట్రాములు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఒలంపిక్ టుడే రన్ లో పాల్గొన్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీలో బుధవారం ఉదయం నిర్వహించిన ఒలంపిక్ టుడే రన్ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. జయప్రకాష్ నగర్ నుంచి కల్వకుర్తి వరకు స్థానిక నాయకులు విద్యార్థులతో కలిసి ఆయన 2కె రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా యోగాతోపాటు వాకింగ్ అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎంఈవో బాసునాయక్, సురేందర్ రెడ్డి, పడకండి వెంకటేష్, చందు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ కవిత సంపుటిని ఆవిష్కరించిన మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తొలి, మలి తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత విశేషాలతో రచించిన "తెలంగాణ బాపూజీ" (మొగ్గలు) కవితాసంపుటిని మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ సందర్భంగా డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ రాసిన "తెలంగాణ బాపూజీ" (మొగ్గలు) మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలిదశ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన కొండా లక్ష్మణ్ బాపూజీ చివరిశ్వాసదాకా ప్రత్యేక తెలంగాణ కోసం పరితపించిన గొప్ప ఉద్యమకారుడన్నారు. వయస్సు మీద పడినప్పటికీ ఢిల్లీలో తెలంగాణ కోసం నిరాహారదీక్ష చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన జీవిత విశేషాలతో తెలంగాణ బాపూజీ పుస్తకాన్ని రచించిన రచయిత డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జి.రవినాయక్, ఎస్పీ నరసింహ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న డీసీసీబీ వైఎస్ చైర్మన్ కోరమోని వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ కేసీ. నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి




రాజేశ్వర్, వార్డు కౌన్సిలర్లు కట్టా రవికిషన్ రెడ్డి, శివరాజ్, కిశోర్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ ప్రభాకర్ రావు, జిల్లా అధ్యక్షుడు అనంతరాములు, పట్టణ అధ్యక్షుడు పల్లాటి బాలరాజు, పద్మశాలి నాయకులు డాక్టర్ పానుగంటి బాలరాజ్, పుంజాల శ్రీనివాస్,తిరుమల, వెంకటేశ్, దాసు, వెంకటేష్ పాల్గొన్నారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

- బీజేపీ రాష్ట్ర కో-శాధికారి శాంతి కుమార్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తుందని బీజేపీ రాష్ట్ర కో-శాధికారి శాంతి కుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వెంకటేశ్వర కాలనీలోని వివేకానంద- రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ యోగ దినోత్సవంలో నిర్వాహకులు రాజమల్లేశ్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కో-శాధికారి శ్రీ బండరీ శాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు గౌరిశంకర్ కార్యక్రమానికి వచ్చిన అందరితో యోగా చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగా ప్రాముఖ్యతను నేటి తరం విద్యార్థులకు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మెదడు, శరీరాన్ని కలిపేదే యోగ అని కొనియాడారు. ప్రపంచంలోని చాలా దేశాలు యోగాన్ని ఆచరిస్తున్నాయన్నారు. నిత్యమూ యోగా చేసేవారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మట్ కి సంబంధించిన నారాయణ్ రెడ్డి, రవి, లక్ష్మీ కాంత్, రాయుడు, బీజేపీ నాయకులు నాగరాజు, మహేష్ కుమార్, కిరణ్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి, కాటం అశోక్, జెట్టెం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రిషి ఐఐటీ, నీట్ ర్యాంకర్లను అభినందించిన మంత్రి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే ఐఐటీ, నీట్ ర్యాంకులను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభినందించి సన్మానించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఇటీవలే విడుదలైన నీట్ ర్యాంకుల్లో స్థానిక డాక్టర్ అనిల్ వట్టెంవర్ డాక్టర్ అపర్ణ కూతురు అనుష్క (672 మార్కులు)ను అభినందించారు. మౌర్య,(653) శివకుమార్,(640) క్రితిక్(630) యోగేందర్ యాదవు (604)లను అభినందించారు. అలాగే ఐఐటీలో ఆలిండియా 37వ ర్యాంకు సాధించిన కే బాలవర్ధన్‌ను మంత్రి సన్మానించి అభినందించారు. అలాగే మిగతా ర్యాంకర్స్ కౌశిక్ యాదవ్, వరప్రసాద్ రెడ్డి, జి మహేష్, జె శ్రీనివాసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చంద్రకళవెంకట్, ముఖ్య సలహాలు వెంకటయ్య, డీన్ భూపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నాలుగు నెలల్లో టెంట్ సిటీ ప్రారంభం

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ లో రాబోయే 4 నెలల్లో ప్రసిద్ధ వారణాసి టెంట్ సిటీ తరహాలో ఇక్కడ టెంట్ సిటీని ప్రారంభిస్తామని మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం వారణాసిలో ఉన్న ప్రఖ్యాత టెంట్ సిటీ నిర్వాహకులు లలూజీ అండ్ సన్స్ గ్రూప్ ప్రతినిధులతో కలిసి ఎకో పార్కులో టెంట్ సిటీ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. మొదటి దశలో 20 లగ్జరీ టెంట్ హౌస్ లతో పాటు రెస్టారెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వివరించారు. రెండో దశలో ఉడెన్ కాటేజెస్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో మహబూబ్ నగర్ అతి పెద్ద పర్యాటక ప్రాంతంగా మారనుందని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. పర్యాటకశాఖ ఓఎస్డి సత్యనారాయణ, లల్లూజీ అండ్ సన్స్ గ్రూపు బిజినెస్ హెడ్ సిద్ధార్థ మంత్రి వెంట ఎకో పార్కులో పర్యటించారు.



దశాబ్ది ఉత్సవాల్లో ఉన్న ధ్యాస పేదల ఇండ్ల మీద లేదా ?

- సీఐటీయూ నాయకుడు జి రాజ్ కుమార్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

దశాబ్ద ఉత్సవాల్లో ఉన్న ధ్యాస పేదలకు ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డ్స్ మీద లేదా అని సీఐటీయూ నాయకుడు జి రాజ్ కుమార్ ప్రశ్నించారు. బుధవారం పట్టణ కేంద్రంలో వల్లబ్‌నగర్, బ్రాహ్మణవాడి, షాషాబ్ గుట్ట, కాలనీలో ప్రజా సంఘాల(ఐద్వా మహిళాసంఘం, కేవీపీఎస్, సీఐటీయూ, డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం టౌన్‌నాయకులు జి రాజ్‌కుమార్, ఐద్వా పద్మ మాట్లాడుతూ.. పేదలు ఇంకా నిరుపేదలుగా మారిపోతున్నారని మండిపడ్డారు. ఇండ్లస్థలాల పట్టాలు వాపాస్ తీసుకున్న ప్రతి ఒక్కరికీ డబల్ బెడ్రూం ఇవ్వాలని, ఖాళీస్థలం ఉన్నవారికీ ఇంటినిర్మాణంకోసం రూ.3లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టహసంగా నిర్వహిస్తున్న తెలంగాణ వారోత్సవాల్లో జరుపుతున్నారు కానీ నిరుపేదలైన పేదలకు ఈ రాష్ట్రంలో ఈ జిల్లాలో మంత్రి మాట మాట్లాడిన టువంటి పరిస్థితి లేదన్నారు. కోట్ల రూపాయలను ఖర్చువెచ్చించి దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంది కాని ఆసరాపెన్షన్లు, వి తంతు పింఛన్లు, ఒంటరి పెన్షన్స్, వికలాంగుల పింఛన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభు త్వానికి లేదని విమర్శించారు. తక్షణమే అరులైన వాళ్లందరికీ ఇండ్ల స్థలాలు ఇంటి నిర్మాణంకోసం రూ.3 లక్షలు ఆసరా పెన్షన్లు ఒంటర్స్ పెన్షన్లు తదితర సమ స్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలను సమీ కరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పద్మ, నాయకురాలు అనురాధ, గౌసియాబేగం, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణు, భానుప్రసాద్, మాణిక్యరావు, రామలక్ష్మి, వనిత, పుష్ప, లక్ష్మి పాల్గొన్నారు.



జీపు జాతను విజయవంతం చేయండి

నారాయణపేట టౌన్ : నేడు జిల్లా కేంద్రానికి అంగన్వాడీల రాష్ట్ర జీపు జాత చేరుకుంటుందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ , జిల్లా గౌరవ అధ్యక్షులు వెంక ట్రామిరెడ్డి, సిఐటియు జిల్లా కన్వీనర్ బలరాం బుధవారం ఒక ప్రకటన తెలిపారు.

NOTICE

IN THE COURT OF THE IV Addl.DISTRICT JUDGE AT MAHABUBNAGAR
I.A.No.353 of 2022
IN
O.S.No. 68 of 2021

Between:
Gubba Balraj. ...Petitioner/Plaintiff
And
Kakunoor Kishta Reddy and others. ...Respondents/Defendants

To
Chinnam Vittalaiah s/o Rangaiah,aged 78 years,o/c Business r/o r/o H.No.14-79,Badepally Village,Jadcherla Mandal.

Whereas the Plaintiff has filed the Suit for Declaration of Title and Recovery of possession and for declaring the registered sale deeds as illegalnul and void and not binding on him vide O.S.No.68/2021 before the Court Hon'ble IV Addl.District Judge,Mahaboobnagar.The Plaintiff has filed the Petition vide I.A.No.353/2022 under ORDER Rule.10(2) C.P.C for impleading you as Defendant No.12 in the suit and the same is posted to 10-07-2023.

You are hereby required to appear before the Court of IV Addl.District Judge, Mahaboobnagar on 10-07-2023 at 10.30 AM in person or through an Advocate to answer all questions and to file Written Statement of your defense and to produce all the documents on which you base your defense.In default of your appearance and to file Written Statement,the suit will be heard and determined in your absence.

//By Order of the Hon'ble Court//
T.Vijaya Bhaskara Reddy
Advocate,
Mahaboobnagar

IN THE COURT OF Hon'ble Junior Civil Judge at Mahabubnagar
I.A.No.114 of 2023
IN
O.S.No. 68 of 2021

Between:
Talari Venkataiah ...Petitioner/Plaintiff
And
Smt.Talari Sayamma & others. ...Respondents/Defendants

To
Talari Rajamma W/o Late Talari Ashanna age 46 Years,R/o Chellapally village of Dhanwada Mandal,Narayanpet District (Res/Def.No.3)

NOTICE

WHEREAS the Hon'ble Court on 07-02-2023 had passed order for paper publication and case was posted on 26-07-2023 for appearance of Respondent/Defendant No.3 of the above said person.That the above case is filed for partition and separate position.The suit schedule Land bearing Sy.No.287/UU,to the extent of Ac.1-02 Gts.,(2)Sy.No.288/U1,to the Extent of Ac.1-03 Gts.,to the Extent of 0-35 Gts, 3) Sy.No.289/U,to the extent of 0-35 Gts., 4) Sy.No.290/U1,to the Extent of Ac.0-35 Gts., 5) Sy.No.293/U,to the extent of 0-23 Gts., 6) Sy.No.91/U,to the extent of 00-20 Gts.,and Total extent:4-38 gts.,and one residential house bearing bearing No.3-58/24/10,situated at Ankilla village shivar of Koilkonda Mandal of Mahabubnagar Distict,That if the above said persons either come personally or by an advocate to answer in the above case for the proceedings on 26-07-2023 at 10-30 a.m., before the Hon'ble Junior Civil Judge at Mahabubnagar,otherwise the matter will be heared and set Ex.Parte.

"By order of the Court"
Syed Nooruddin,
Advocate,
H.No.1-10-38,S.S.Gutta,
MAHABUBNAGAR-9989358256

యోగాతో శారీరక దృఢత్వం : జెడ్పీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి



వనపర్తి : యోగాతో మానసిక, శారీరక దృఢత్వం అని, ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా యోగాను సాధన చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి సూచించారు. వనపర్తి పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో "అంతర్జాతీయ యోగా దినోత్సవం" ను పురస్కరించుకొని బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవితం కొనసాగించేందుకు యోగాఉపయోగపడుతుందని, యోగా సాధనపై ఏడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకున్నట్లయితే అనేక సమస్యలను అధిగమించవచ్చునని అన్నారు. మానసిక ప్రశాంతత, జ్ఞాపక శక్తి ఏర్పడుతుందని, శారీరక దృఢత్వం ఏర్పడుతుందని, నాడీ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఉదయం నడక, జాగింగ్, యోగా లాంటివి ప్రతి నిత్యం చేయాలని, ఆరోగ్యమే మహా భాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకటరమణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, కళాశాల విద్యార్థులు, యోగ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతపై అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రశాంతమైన విలువలతో కూడిన జీవన ప్రమాణాలను మెరుగు పరచు కోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. దశాబ్ది వేడుకలలో భాగంగా బుధవారం వనపర్తి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంను కలెక్టర్ సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మనిషికి విలువలతో కూడిన గొప్ప వ్యక్తిగా ఎదగడానికి ఆధ్యాత్మిక గ్రంథాలు ఎంతో దోహద పడతాయని అన్నారు. దేవాలయానికి వెళ్లినప్పుడు మానసిక ప్రశాంతత కలుగుతుందని, వీటితో పాటు హరికథలు, పురాణ ప్రవచనాల ద్వారా ఆచార వ్యవహారాలు, సాంప్ర దాయాలు, పండగల ప్రాముఖ్యత తెలుసుకోవటం ద్వారా విషయ పరిజ్ఞానం పొందవచ్చునని అన్నారు. మనిషి, మరొకరి పట్ల స్నేహ భావాన్ని పెంపొందించుకొని, ఎదుటివారికి సహాయ పడాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ దేవాలయాలలో నిత్య పూజ, ధూప, దీప, నైవేద్యాలు అందిస్తున్న (24) మంది అర్చకులకు కలెక్టర్ ప్రొసీడింగ్ లను అందజేశారు. వీరికి ప్రతి నెల, రూ.6,000/- ల మొత్తాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంబడి అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, కలెక్టరేట్ ఏ.ఓ. రాజేందర్ గౌడ్, దేవాదాయ శాఖ అధికారి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఒలివ చర్చిలో..

వనపర్తి పట్టణములోని ఎంబీ ఓలివ చర్చిలో తెలంగాణ గవర్నమెంట్ నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఆర్డిఓ హాజరై పట్టణ క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. చర్చ్ పాస్టర్ రేవ. ఎస్ఎంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి చర్చి చైర్మన్ పీడీ సుకన్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె టి మార్టిన్ లూథర్, బి జి అమృత్సాగర్, యం ఎస్ రోనాల్డ్, పీడీ కమలమ్మ మాజీ కౌన్సిలర్, కె సరోజ, యం ఆర్ కల్పన, పి ప్రమీల, ప్రభాకర్,పీడీ జయానందం, యం సుజన తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట : కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న కలియుగ వైకుంఠ హరిహర అయ్యప్ప క్షేత్రంలో ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాలు భాగంగా ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాల యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి దేవతామూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించి నాయకులు, కార్యకర్తలు, మహిళలు దేవాలయంలో ఘనంగా పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, తహసీల్దార్ బాల్ రెడ్డి, ఎంపీడీఓ రవీందర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి,సర్పంచ్ గాదం రాణి పరమేష్, గ్రామ అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి, గ్రామ మహిళా అధ్యక్షులు కరుణం మంజుల, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మిషేక్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఎల్ఐసి కృష్ణ గౌడ్, కృష్ణ కుమార్ అడ్వకేట్ ,దూత మన్నెంకొండ, కావలి రమేష్, కృపాకర్ రెడ్డి, ఆకుల శ్రీను, నరుకుల బాలన్న, డైమండ్ వెంకటేష్ ,బాబు రెడ్డి, భీమ్ రెడ్డి,బంగ్లా శీను, కొల్లంపల్లి, రామచంద్ర యాదవ్, జమ్మూలన్న, డోలు కురుమన్న, తనగాల ప్రతాపరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరుకుల వెంకటయ్య, ప్రభాకర్, రాములు, ఫోటో స్టూడియో రవి, మంద మన్యం, నరకుల రమేష్, సుభద్రమ్మ, అలివేలమ్మ, ఈజీఎస్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, నాయకులు మహిళలు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో..

ఆత్మకూర్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా అమరచింత పట్టణంలోని ఎంబి కర్మెల్ చర్చి నందు జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరైనారు .ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషికి ఆధ్యాత్మిక చింతన అవసరమని అన్నారు. ఆత్మకూరులో.. పట్టణంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీసీ కాలనీలోని చర్చి నందు బుధవారం ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి సంఘ కాపరి జేర్మియా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, కమిషనర్ మహమ్మద్ ఖాజా, తాహసీల్దార్ షేక్ చాంద్ పాషా ,ఎంపీడీవో జ్యోతి ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్ ,సంఘ కాపరి ,క్రైస్తవ సోదరులు , ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,కమిషనర్ నాగరాజు, వార్డు కౌన్సిలర్ యాదమ్మ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో..



వనపర్తిలో..



కొత్తకోటలో..

కేంద్రం నిధులు పక్కదారి..

కొత్తకోట : జాతీయ ఆరోగ్య మిషన్ కింద 1వ నెలలో కొత్తకోట మున్సిపాలిటీ లో హెల్త్ సబ్ సెంటర్ కు 20 లక్షలు మంజూరు అయ్యాయని అట్టి నిధులు ఎమ్మెల్యే నిధుల నుంచి మంజూరయ్యాయని అనడం హాస్యాస్పదంగా ఉందని మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ భరత్ భూషణ్ అన్నారు. బుధవారం కొత్తకోట లో నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద వనపర్తి జిల్లాకు 15 సెంటర్లు ఒక్కో సెంటర్ 20లక్షలు చొప్పున 1నెలలో అప్పటి కలెక్టర్ షేక్ యస్మిన్ బాష ఉన్నప్పుడే మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పుడేమో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు కలిసి కాల్వ పక్కన హరిత హారం చేపట్టిన స్థలంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుకు స్థలం పరిశీలన చేస్తూ ఎమ్మెల్యే నిధుల నుండి 20లక్షలు మంజూరయ్యాయని తెలపడం విడ్డురంగా ఉందని అన్నారు. మీరు చేసే పనులు సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్నట్టు ఉందని విమర్శించారు. కేంద్రం నుండి నిధులు ఎప్పుడో మంజూరైతే మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్పుడు అంగులు ఆర్భాటాలు చేస్తూ దొంగ జపం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సంధ్య మన్యం, నారాయనమ్మ వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

ఊట్కూర్ : ప్రతి వారం జరిగే సంతలో రద్దీగా ఉండటం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున కొనుగోలు విక్రయాలు చేసే సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై(2) అఫ్జల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉట్కూర్ లోని కూరగాయల మార్కెట్ సంతలో పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో ప్రజలకు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎస్ఐ(2) అఫ్జల్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే సంత బజార్ లో రద్దీ ఉండటం వల్ల జేబు దొంగలు, సెల్ ఫోన్ దొంగతనాలు ఆడవాళ్ళ బంగారు వస్తువులు, పర్సులు తదితర వాటిపై జాగ్రత్తగా ఉండి ఎవరి పైన అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలపాలని ఆయన సూచించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల ప్రముత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కంప్లైంట్ చేయాలని లేదా డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లోని పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుఖ్య నాయక్ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల సర్వే..



ఆత్మకూరు : మధునాపురం మండల పరిధిలోని అజ్జకొల్లు గ్రామంలో ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో గ్రామంలో ఇళ్ల స్థలాలు ,పెన్షన్లు ,దళిత బంధు పథకం సర్వే చేపట్టినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి పేదవారికి ఇంటి నిర్మాణ కొరకు 15 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అలాగే ఇండ్ల స్థలాలు ,పెన్షన్లు, దళిత బంధు మొదలగు వాటి పై ఈ నెల 23న మదనాపురం తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకటరాములు, జిల్లా కమిటీ సభ్యులు చెన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిరంజీవి, ఎ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ఇరువురికి గాయాలు



ఆత్మకూర్ : అమరచింత శివారులోని ఆత్మకూర్ నుంచి డ్యాం వెళ్లే మార్గ మధ్యలో ఇండియన్ పెట్రోల్ బంక్ మలుపు సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇరువురు గాయపడిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. బాధిత కుటుంబ సభ్యులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తెలిపిన వివరాల ప్రకారం .. మస్తీపురం గ్రామానికి చెందిన శ్రీనాథ్ ఆత్మకూరు లో పని నిమిత్తం మస్తీపురం నుంచి ఆత్మకూర్ కు వస్తున్న సందర్భంలో అదే విధంగా ధరూర్ మండలం వానపల్లి గ్రామానికి చెందిన మన్యం ఆత్మకూరు నుంచి డ్యాం వెళుతున్న సందర్భంలో ఇరువురు ఆత్మకూరు నుంచి డ్యామ్ వెళ్లే మార్గమధ్యంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ఘటనలో ఇరువురికి గాయాలైన శ్రీకాంత్ తలకు గాయమైనట్లు, అలాగే మన్యంకు ఎడమకాలు విరిగినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఇరువురి నీ ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స నిర్వహించి, మెరుగైన వైద్య సేవల నిమిత్తం జిల్లా కేంద్రాలకు తరలించినట్లు పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని అమరచింత ఎస్సై తెలిపారు.

తొమ్మిదేళ్ల విజయాలే దశాబ్ది ఉత్సవాలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు





పెద్దమందడి : గత తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సాధించిన విజయాలే దశాబ్ది ఉత్సవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం పెద్దమందడి మండలంలోని బుగ్గపల్లి తండా, అనకాయిపల్లి తండా, దొడగుంటపల్లి, చిన్నమందడి, ముందరితండా, చీకటిచెట్టు తండా, వీరాయిపల్లి, స్కూల్ తండా, వెల్టూరు గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు శంకుస్థాపన, మండల పరిషత్ పాఠశాల భవనాల ప్రారంభం, సీసీ, ఆర్అండ్‌బీ రహదారులు, డ్రైయిన్లు, అంగన్ వాడీ వంటగది నిర్మాణానికి జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఒకనాడు కరంటు లేదు.. నేడు 24 గంటల కరంటు ఉందని, ఒకనాడు మంచినీళ్ల లేవు, నేడు ఇంటింటికీ నల్లా నీళ్లు, గతంలో పంట పండితే అమ్ముకునే పరిస్థితి లేదు.. ఈ రోజు ఇంటి ముందుకు వచ్చి ప్రభుత్వం ధాన్యం కొంటున్నదని అన్నారు. ఒకనాడు రహదారులు లేవు. నేడు బ్రహ్మాండమయిన రహదారులు వేసుకున్నాం. విద్య, వైద్య సౌకర్యాలు కరువు .. నేడు మన జిల్లా కేంద్రంలోనే వైద్య కళాశాల, 600 పడకల ఆసుపత్రి నిర్మించుకుంటున్నామని అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపొందిస్తున్నామన్నారు. గ్రామాలు పసిడిపంటలతో విరజిల్లాలని పేర్కొన్నారు. నూతన గ్రామపంచాయతీలతో ఏర్పాటుతో పాటు నూతన భవనాలు నిర్మించుకుంటున్నామన్నారు. ప్రతి రెండు, మూడు గ్రామాలకు ఒక పల్లె దవాఖానా, గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలు ఆధునీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. రూ.25 లక్షలతో చిన్నమందడి పాఠశాల ఆధునీకరణ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 29 వేల పాఠశాలలు .. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో సర్కారు బడులపై విశ్వాసం కోల్పోయిన ప్రజలు ప్రైవేటు బడుల వైపు మొగ్గుచూపారనీ, కానీ తెలంగాణ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని వెల్లడించారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతున్నమని అన్నారు. ప్రజల సంపాదనలో విద్య, వైద్యానికే ఎక్కువ ఖర్చు చేస్తున్నారనీ అన్నారు. ప్రైవేటు బడులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలపాలని తెలంగాణ ప్రభుత్వం మన ఊరు - మనబడితో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. మొదటి విడతలో రాష్ట్రంలో 7 వేల పైచిలుకు, వనపర్తి జిల్లాలో 183 పాఠశాలలు పునరుద్దరించామని అన్నారు. గతంలో ఆర్థిక పరిస్థితుల కారణంగా తల్లితండ్రులు పిల్లలను చదివించుకోలేకపోయారని, తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలలోనే అందరికీ ఉపాధి లభించడంతో తల్లితండ్రులు సంతోషంగా పిల్లలను చదివించుకుంటున్నారని అన్నారు. వలసలు వెళ్లాల్సిన దుస్థితి తప్పింది. ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదని వివరించారు. గురుకుల పాఠశాలలలో సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడిందని, సర్కారు బడుల విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో సర్కారు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని అన్నారు. ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరించి సర్కారు పాఠశాలల విద్యార్థులకు అండగా నిలుస్తున్నదని చెప్పారు. రేపటి పౌరుల కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఖర్చు ఇది అని అన్నారు. గ్రామాలలో నివాస యోగ్యమైన పరిస్థితుల కారణంగా వలసలు ఆగిపోయాయి, వలసెల్లిన వారు తిరిగి గ్రామాలకు వస్తున్నారన్నారు. సొంత ఉపాధిపై ప్రజలు ఆధారపడుతున్నారు.. భవిష్యత్ లో ఈ ఉపాధి మరింత పెరిగి ఇక్కడే ఉండిపోవాలని ప్రజలు భావిస్తు న్నారని అన్నారు. పల్లెలు, పట్టణానికి అంతరాలు లేకుండా చూస్తున్నామని, సాగునీరు, తాగునీరు, విద్య వైద్యం అందుబాటులోకి తేవడం మూలంగా పల్లె జీవనానికి ప్రజలు ఇష్టపడుతున్నారని అన్నారు. సాంఘీక, ఆర్థిక జీవన ప్రమాణాలలో ఇది ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి పెద్దమందడి జెడ్పిటిసి రఘుపతి రెడ్డి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజప్రకాశ్ రెడ్డి. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్టా శ్రీనివాస్ రెడ్డి. మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు, జిల్లా గొర్రెల సంఘం అధ్యక్షుడు కురుమూర్తి, జిల్లా గొర్రెల సంగం డైరెక్టర్ నాగేంద్రం యాదవ్, జిల్లా మార్కెట్ డైరెక్టర్ శివశంకర్, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి. సర్పంచ్లు వరలక్ష్మి సూర్య చంద్రారెడ్డి, భాగ్యమ్మ, సిద్దయ్య, కొనుర్ శ్రీనివాస్ రెడ్డి, రాందాస్ నాయక్ లక్ష్మి, జానకి రాములు, అశోక్ రెడ్డి, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, లక్ష్మణ్ గౌడ్, చిన్న రఘు వర్ధన్ రెడ్డి, పానుగంటి సురేష్, శ్రీనివాస్ యాదవ్ .జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ఎంఈఓ జయశంకర్. ఎంపీడీవో అఫ్జల్. అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డుల అందజేత



వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వనపర్తి లో నిర్వహించిన విద్యా ఉత్సవాల్లో వీపనగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకోవడం జరిగింది గ్రామస్తులు కళాశాల బృందం ప్రిన్సిపాల్ కు అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అలాగే మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయురాలిగా వీపనగండ్ల ఎం ఆర్ సీ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరమ్మ ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డును రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రామచందర్ జిల్లా ఉత్తమ ఎస్ఎంసీ చైర్మన్గా అవార్డు అందుకోవడం జరిగింది. వీపన గండ్ల ఎం ఆర్ సి, ప్రాథమిక పాఠశాలకు అవార్డులు రావడంపట్ల ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. అవార్డు గ్రహీత హెచ్ఎం నాగేశ్వరమ్మ మాట్లాడుతూ విద్యార్థుల విద్యా బోధనతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేయడంతో అవార్డు అందు కోవడం జరిగిందని పేర్కొన్నారు

జీపుజాతను విజయవంతం చేయండి

నారాయణపేట టౌన్ : అంగన్వాడీల రాష్ట్ర జీపు జాత గురువారం జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ)అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ , జిల్లా గౌరవ అధ్యక్షులు వెంక ట్రామిరెడ్డి, సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం బుధవారం ఒక సంయుక్త ప్రకటన తెలిపారు. జూన్ 16న నుంచి ప్రారంభమైన జీపు జాత నారాయణపేట జిల్లా కేంద్రానికి గురువారం ఉదయం10 గంటలకు చేరుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా జరిగే జరిగే బహిరంగ సభను మద్దూరు నారాయణపేట మక్తల్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలందరూ అత్యధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

అమరవీరుల శ్రద్ధాంజలితో ఉత్సవాల ముగింపు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



వనపర్తి : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన గురు వారం అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళల ర్పిం చ్చాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచిం చారు. బుధ వారం సాయంత్రం దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జెడ్పీ, మున్సిపాలిటీల్లో అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించాలని, మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించాలన్నారు. అమర వీరుల కుటుంబాలను పిలిపించి సన్మానం చేయాలని ఒక తీర్మానం చేసి. పంపాల్సిందిగా సూచించారు. టెలీకాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ అమరవీరుల దినోత్సవం లో భాగంగా రేపు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ కలిసి ఉదయం 11 గంటలకు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, జెడ్పీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉదయం 11 గంటలకు అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలని, అమరుల సంస్మరణ తీర్మానం చేయాల్సిందిగా ఆదేశించారు. నిర్ణీత ఫార్మాట్లో అమరుల సంస్మరణ తీర్మానాలు చేయాలని సూచించారు.జిల్లాలో అన్ని ప్రైవేట్, ప్రభుత్వ విద్యాలయాలు, కే.జి.బి.విలు, అన్ని సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో అమరుల స్మృతిలో రెండు నిమిషాలు మౌనం పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్డీవోలు తమ తమ నియోజకవర్గాల్లో ఉదయం అమరవీరుల స్థూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటించి నియోజకవర్గంలో ఎవరైనా అమర వీరుల కుటుంబాలు ఉంటే గుర్తించి వారికి సన్మానం చేయాలని ఆర్డీవో లను ఆదేశించారు.

ఘనంగా యోగా దినోత్సవం



వనపర్తి : వనపర్తి తిరుమలయ్య గుట్ట సమీపంలోని రేడియంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగా ప్రాముఖ్యతను , నిత్యం జీవితంలో యోగా ప్రయోజనం తెలుపుతూ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థుల చే వివిధ యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి పాఠశాల యాజమాన్యం జీ. కౌసల్య మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సాంప్ర దాయాల లో యోగా ఒక భాగమని ప్రతి విద్యార్థి కూడా యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయురాలు షణ్ముఖి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

జీపుజాత పోస్టర్ల విడుదల



వనపర్తి : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వనపర్తి ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ రాష్ట్ర జీప్ జాతా పోస్టర్స్ ను సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా నాయకులు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు శారద ఉపాధ్యక్షులు కవిత, జిల్లా కార్యదర్శి బి నారాయణములు బుధవారం విడుదల చేశారు. జూన్ 23న శుక్రవారం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ,మినీ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర జీప్ జాతా వనపర్తి కి చేరుకుంటుందని పుట్ట ఆంజనేయులు తెలిపారు. మర్రికుంట ధర్నా చౌక్ దగ్గర జూన్ 23 న ఉదయం11 గంటలకు సభ ఉంటుందన్నారు. ఈ సభ కు హెల్పర్స్ సెంటర్స్ నడపాలని, టీచర్స్ సభకు రావాలని పిలుపునిచ్చారు. వనపర్తి,ఆత్మకూరు, పెబ్బేరు అంగన్వాడీ ప్రాజెక్టుల నుండి ప్రతి టీచర్ హాజరు కావాలని సూచించారు. పోస్టర్స్ విడుదల చేసిన వారిలో వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, నాయకులు అలివేల తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల ప్రత్యేక సమావేశం

వీపనగండ్ల : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో గురువారం రోజు అమరవీరుల స్థూపానికి 10 గంటలకు నివాళులర్పించడం జరుగుతుందని ఎంపీడీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రజాప్రతినిధులు అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

వీపనగండ్ల : ప్రజా సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోపాల్ దిన్నె గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బృందం ఉపాధి కూలీల దగ్గరికెళ్ళి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాలలో ఇండ్ల స్థలం లేని వారికి ప్రభుత్వమే స్థలం ఇచ్చి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు , రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని , ధరణి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఏకకాలంలో రుణమాఫీ చేసి రుణా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 23వ తేదీన తాహసిల్దార్ కార్యాలయం ఎదుట కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు రైతులు ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు వెంకటయ్య సిఐటియు నాయకులు నరసింహ పాల్గొన్నారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
గురువారం 22 జూన్ 2023



ఉమామహేశ్వరంలో ఆధ్యాత్మిక వేడుకలు

• పూజలు చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల



నవతెలంగాణ -అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వరుడిని బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తుందన్నారు. ధూప దీప నైవేద్య పథకం జిల్లాలో అద్భుతంగా అమలవుతుందని దీని ద్వారా ప్రజల్లో దైవభక్తి పెరుగుతుందన్నారు. అత్యధికంగా 33 నాయకులకు దూపదీప నైవేద్య పథకం నల్లమలలో అమలు అవుతుందని తెలిపారు. ఉమామహేశ్వర దేవాలయం అన్ని విధాల అభివృద్ధి చేసినందుకు చైర్మన్ కందూరు సుధాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విష్ణుమూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్, రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పి. మనోహర్, గ్రామ సర్పంచ్ లోక్యనాయక్, మాజీ ఎంపీపీ పర్వతాలు, జెడ్పీటీసీ రాంబాబు నాయక్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్ద కారుపాములలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బుధవారం 20 లక్షల నిధుల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని మనఊరు -మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో మనఊరు- మన బడిలో భాగంగా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 29.27 లక్షల వ్యయంతో మౌలిక వసతులను ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. సీఎం కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే బీరం అన్నారు. పల్లెల సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, సింగిల్ విండో అధ్యక్షుడు కట్టరాజేందర్‌గౌడ్, ఎంపీటీసీలుప్రతాపరెడ్డి, ఆంజనేయులు చంద్రయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వైన్ షాప్ లో చోరీ

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని మల్లికార్జున వైన్ షాపులో చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరణ ప్రకారం మల్లికార్జున వైన్స్ షాపులో ఈనెల 18న ఆదివారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో చోరీ జరిగిందని అన్నారు. నిందితులు మండల కేంద్రానికి చెందిన బద్దుల వెంకటేష్ (21) తండ్రి నాగయ్య, వట్టెల హరీష్ (23) తండ్రి చిన్న నరసింహ అనే ఇద్దరు యువకులు కలిసి వైన్ షాప్‌పై భాగంలో ఉన్న సీసీ కెమెరాలు తొలగించి వెనుక భాగంలో నుంచి వెంటి లేటర్ ద్వారా లోపలికి వెళ్లి కౌంటర్‌లో ఉన్న 2,78,500 రూపాయలను చోరీ చేశారని అన్నారు. 24 గంటల్లోపు నిందితులను పట్టుకొని కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

రెండో రోజూ కొనసాగిన గుడిసెల పోరాటం



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని డిండి చింతపల్లి గ్రామంలో 1997 సంవత్సరంలో ఇండ్ల స్థలాలకు తీసుకున్న 11 ఎకరాల భూమిని వెంటనే ఇండ్ల స్థలాలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు చింతపల్లి ప్రజలు ఇంటి స్థలాల స్థలం దగ్గర సమావేశమైయ్యారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింత ఆంజనేయులు, మండల కార్యదర్శి బాలస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ ఇళ్లస్థలాల పేదలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ.. పేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.1997లో ఇళ్లస్థలాలకోసం 11ఎకరాల భూమిని ఆనాటి ప్రభుత్వం కొనుగోలుచేసి నేటివరకు పంచకుండా కాలయాపన చేశారని విమర్శించారు. 26సంవత్సరాలు పూర్తయినా పేదలపై నిర్లక్ష్యంగా ఉండడం పాలకులకు తగదని అన్నారు. ప్రభుత్వం తమ అవసరాలకోసం ఇంటి స్థలాల కు కేటాయించిన స్థలాలలో ప్రభుత్వ అవసరాల కోసం ఫంక్షన్ హాల్లో రైతు వేదిక నిర్మించారన్నారు. వెంటనే డిండి చింతపల్లిలో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలలో పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, శ్యామలయ్య, నారమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్లు బీసీలకే కేటాయించాలి

నవతెలంగాణ -కందనూలు

నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించి బీసీలకే ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీసీ కార్యాలయంలో బుధవారం బీసీ సంఘాల విస్తృత స్థాయి సమావేశంలో ఆచప పాల్గొని మాట్లాడారు.. 60 శాతం ఉన్న బీసీలు నియోజకవర్గంలో ఇంకా ఓటు బ్యాంకుగానే ఉన్నారని వారికి ఎలాంటి రాజకీయ అవకాశాలు లేకుండా పోయాయి అని వాపోయారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ బీసీలకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నాగం జనార్ధన్ రెడ్డి, కూచకుల్ల దామోదర్ రెడ్డి అధికార పార్టీ అయిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఈ వర్గాలకు సంబంధించి పదవులు అనుభవిస్తూ వస్తున్నారని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాగంజనార్ధన్‌రెడ్డి వయస్సు పైబడినప్పటికీ రాజకీయకుతూహలం తగ్గకుండా కాంగ్రెస్ నుంచి ఒక అవకాశం కావా లని టికెట్ ఆశిస్తున్నారని అన్నారు. తరతరానికి తమ బీసీ కులాలు వారి కుటుంబ పాలనలకే ఓట్లు వేసుకుంటూ పోతే, జెండాలు మోస్తూ, జిందాబాద్‌లు కొడుతూ పోతే బీసీల అభివృద్ధి ఎప్పుడు జరుగుతుందని మండిపడ్డారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు కచ్చితంగా బీసీలకు టికెట్లు కేటాయించి మద్దతుగా ఉండి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, బీసీ సంఘం నాయకులు కొత్త శ్రీనివాసులు, దివాకర్ గౌడ్, రాజు, దుద్దు మహేష్, కురుమ, తదితరులు ఉన్నారు.



బాలకార్మిక నిర్మూలనపై అవగాహన



నవతెలంగాణ- అచ్చంపేట

కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక నిర్మూలన కోసం వివిధ అవగాహన నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే బుధవారం కొండనాగులలో బాలకార్మిక నిర్మూలనపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు చిన్నారులు బడికి దూరంగా ఉంటూ.. ఇతర చోట్ల చిన్న చిన్న పనులు చేస్తూ కనిపించారు. వారిని కోనేరు సంస్థ సిబ్బంది పీసీవోసీ రోజా, సీఎస్‌వో రాణి గమనించారు. వెంటనే వారి కుటుంబ సభ్యులను తల్లి దండ్రులను కలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లల జీవితాలను నాశనం చేయొద్దు అంటూ... పిల్లలను చదివిస్తే భవిష్యత్తులో వారి జీవితం బా గుంటుందని సూచించారు. దీంతో కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా చదివించ లేకపోయామని పిల్లల తల్లిదండ్రులు బాధపడ్డారు. స్థానికంగా ఉన్న చెంచు ఆశ్రమ పాఠశాలలో వారి వయసుకు సరిపోయిన తరగతి గదులలో చేర్పించా రు. ఈ కార్యక్రమంలో రాజ్, రాజేశ్వరి, శివాని, పల్లవి తదితరులు ఉన్నారు.

యోగాతోనే మానసిక పరిపక్వత

• కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు



యోగాతో మానసిక పరిపక్వత రావడమే కాకుండా శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నూతన సమీకృత కార్యాలయ సముదాయ ఆవరణలో నిర్వహించిన యోగా కార్యక్రమా నికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై సామూహిక యోగా కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆయూష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగతో బుద్ధి, పనిచేసే సామర్థ్యం పెరుగుతుందన్నారు. యోగ ప్రాముఖ్యతను గుర్తించిన వివిధ కార్పొరేట్ సంస్థలు దానిని తప్పనిసరి చేశాయని తెలిపారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం యోగా సాధన అవసరమన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి మనిషి ఆరోగ్యం అత్యంత కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాకు తప్పనిసరిగా కేటాయించాలన్నారు. ప్రతిరోజూ యోగాచేయడం వల్ల శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయని, ముఖ్యంగా శరీరం యాక్టివ్‌గా ఉండడమే కాకుండా ఫిట్‌గా తయారవుతుందన్నారు. యోగ మానసిక ఆరోగ్యానికి, శరీర దృఢత్వానికి ఎంతో సహాయపడుతుందని, ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలతో బాధపడేవారు, తరచుగా పొట్ట సమస్యలతో ఇబ్బంది పడే వారు తప్పకుండా యోగాసనాలు వేయాలన్నారు. ఇలా చేయడంతో సుల భంగా ఉపశమనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సతీమణి మహేశ్వరి ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, డీఎంహెచ్‌వో సుధాకర్ లాల్, ఆయుష్ డాక్టర్ గోపాల్, పతాంజలి జిల్లా మహిళా సేవా సమితి అధ్యక్షుడు యోగ ట్రైనర్ సంధ్యారాణి, లక్ష్మి, శ్రీమతి, రేనయ్య, రెడ్‌క్రాస్ కార్యదర్శి రమేష్‌రెడ్డి ఆశాలు అంగన్వాడీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభం



నవతెలంగాణ -కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని నాగనూల్‌లో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకనీ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గొల్లకుర్మలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా ప్రజల కష్టాలను తీర్చుకుంటు వస్తున్నామన్నారు. యాదవులకు, ముదిరాజ్ లకు, చేపలు, రజకులు, ఉచిత కరెంట్, ప్రతి కులానికి ఏదోవిధంగా లబ్ధిచేయాలని సీఎం కేసీఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కులవృత్తులపై ఆధారపడి జీవించే వారిని ఆదుకోవడం జరుగుతుందని, గొల్ల, కుర్మకులస్తులు ఆర్థికంగా ఎదగడానికి కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికు కృతజ్ఞతలు తెలియజేశారు. గొర్రెల పంపిణీ కార్యక్రమం ద్వారా, రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా కులవృత్తులను ఆదుకోవడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

నవ తెలంగాణ- వంగూరు

గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలం లోని ఎంపీడీవో విజయభాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే9 సంవత్సరాలైనా గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామపంచాయతీలలో పనిచేసే సిబ్బందికి కనీస వేతనాలకు నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి బండపల్లి శివరాములు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షుడు రాఘవేందర్, జీపీ కార్మికులు బాలనారాయణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



శుద్ధి నీటిని అందించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం..

• ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘువేందర్ రెడ్డి

నవతెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గంలోని గిరిజన తండాల ప్రజలకు శుద్ధి నీటిని అందించడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అల్లం తోట బాయి తండాలో తండావాసుల కోరిక మేరకు నూతన నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విస్లావత్ కుమార్‌తో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు తండావాసులు రాఘవేందర్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. నియోజ కవర్గంలోని మారుమూల ప్రాంతం తండాలకు సైతం ఐక్యత ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగుతుంటాయని ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, స్వయం ఉపాధి కోసం ఐక్యత ఫౌండేషన్ ఎల్లవేళలా ప్రజల కు అండగా ఉంటుందన్నారు.



ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సుదీర్ నాయక్, కడుదం, రాజు, శ్రీను, రమేష్ నాయక్, యాదవ్, జగన్, రమేష్‌గౌడ్, యూసఫ్, మల్లయ్య పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

నవతెలంగాణ- వెల్దండ

ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు యోగాసనాలు వేశారు. అలాగే కస్తూర్బా పాఠశాలలో వైద్యుల సమ క్షంలో యోగాఆసనాలు వేశారు. అనంతరం యోగాసనాల ప్రయోజనాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎం, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమ్రాబాద్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మదనమోహన్ విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బుధవారం అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఘనంగా నిర్వహిం చినట్లు పాఠశాల హెచ్ఎం మంతటి క్రాంతికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజూ యోగా చేయడంతో ఎన్నో ఉప యోగాలు ఉన్నాయన్నారు. అలాగే విద్యార్థులు యోగ ఆసనాలు చేయడం ద్వారా మనస్సును ఏకాగ్రతతో ఉంచుకొని శ్రద్ధగా చదువుకోవడానికి ఉపయోగపడు తుందని తెలిపారు. మానసికంగా, శారీరకంగా దృఢంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇందిరమ్మ, లావణ్య, స్వప్న, గౌసియా, ఉదయ కుమారి, కృష్ణవేణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



వెల్దండలో..

వివాహిత అదృశ్యం.. కేసు నమోదు

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని ఉబ్బాల గట్టు తండా పరిధిలోని రావిచెట్టు బావి తండాకు చెందిన అఖిల అనే వివాహిత మంగళవారం అర్ధరాత్రి నుంచి కనబడడం లేదని భర్త రవికుమార్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఎస్సై చెప్పిన వివరాల ప్రకారం.. అఖిలకు గద రెండు నెలల క్రితం రవికుమార్‌తో వివాహమైనట్లు తెలిపారు. మంగళవారం రాత్రి రవికుమార్, అఖిలలు భోజనం అనంతరం ఇంట్లో నిద్రించారు. అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో వార్త రవికుమార్ లేచి చూడడంతో ఇంట్లో అఖిల లేకపోవడంతో ఇక్కడ ఇక్కడ వెతికి బంధువుల ఇళ్లకు ఫోన్ చేసి వెతికారు. గురువారం వరకు అఖిల కనిపించకపోవడంతో ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్ఐ తెలిపారు. అదృశం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు.

ప్రభుత్వం అవినీతి ఉత్సవాలు జరుపుకోవాలి

• మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ -కందనూలు

9 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల బదులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, ముందుగా దశాబ్ది ఉత్సవాలు కాదు అవినీతి ఉత్సవాలు జరు పుకోవాలని మాజీ మంత్రి కాంగ్రెస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి సూచించారు. బుధవారం సాయంత్రం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇటీవల బహిరంగ సభలలో తన ఆకారాన్ని పోల్చుతూ సుప్రీంకోర్టులో కేసు వేసిన అందుకే పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతలపథకం పనులు ముం దుకు సాగడం లేదని పేర్కొనడం దారుణంగా ఉందని, తాను ఏనాడు ప్రాజెక్టులను ఆపమని కోర్టును ఆశ్రయించలేదన్నారు. ప్రాజెక్టులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై మాత్రమే ఫిర్యాదు చేయడం జరిగిందని, అడ్డుకోవాలని కేసు వేసినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాసేందుకు సిద్ధమని ఆయన ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో రైతులను అన్నివిధాల ఆదుకున్నామని ప్రకటించడం దారుణంగా ఉందని, ఎన్నికల ప్రచారంలో ఇతర రాష్ట్రాలలో కేసీఆర్ ప్రచారంచేస్తే ఈ ప్రాంత రైతులను దగాచేసిన విధానాన్ని ఆధారాలతో నిరూపిస్తానని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, పీసీసీ సభ్యుడు బాలగౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు కోటయ్య, లక్ష్మయ్య, రాములు, మునిసిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజీపేట పాండు, కౌన్సిలర్లు సుల్తాన్, నాయకులు అర్జునయ్య, చంటి, అహ్మద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



నేడు అమర వీరులకు శ్రద్ధాంజలి

నవతెలంగాణ -కంద నూలు



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన గురువారం అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళలర్పించ్చాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. బుధవారం సాయంత్రం దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉదయం 11 గంటలకు అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జడ్పి, మున్సిపాలిటీల్లో అమ రవీరుల సంస్మరణ సభ నిర్వహించాలని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటిం చాలన్నారు. అమరవీరుల కుటుంబాలను పిలిపించి సన్మానం చేయాలని ఒక తీర్మానం చేసి పంపించాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. అమరవీరుల దినోత్సవంలో భాగంగా రేపు సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలో జిల్లా అధికారులు, సిబ్బంది అందరూ కలిసి ఉదయం 11గంటలకు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, జెడ్పీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ఉదయం 11 గంటలకు అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలని, అమరుల సంస్కరణ తీర్మానం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

ప్రొఫెసర్ జయశంకర్‌సార్‌కు నివాళి



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్నో ప్రయాసలు అహర్నిశలు కష్ట పడ్డారని సిద్ధాంత కర్తగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. మండల కేంద్రంలో ఉన్న బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు జోగుప్రదీప్ ఆధ్వర్యంలో కొత్తపల్లి జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించి తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వెలుగెత్తి చాటి మలిదశ ఉద్యమానికి ఊపిరి పోశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దయాకర్‌రెడ్డి, సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ లీలావతి, సభ్యులు రజాక్, ఉపసర్పంచ్ ఇబ్రహీం, మార్కెట్ మార్కెట్ డైరెక్టర్లు హుసేని, కవిత, సలావుద్దీన్, నాయకులు లింగం, తారసింగ్, వెంకటేష్, రాజు, హన్మంత్‌నాయక్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



కోడేరు: మండల పరిధిలోని ఎత్తం పీఎస్ ఉపాధ్యాయురాలు పుష్పావతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కలెక్ట్ చేతుల మీ దుగా అందుకున్నారు. ఈనెల దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన విద్యాదినోత్సవ సందర్భంగా కోడేరు మండలం ఎత్తం పీఎస్ ఉపాధ్యాయురాలు పుష్పవతి ఉత్తమ అవార్డు అందుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

కేసీఆర్‌ను కలిసిన మండల వాసి



నవ తెలంగాణ - వంగూరు

బంగారు తెలంగాణ అనే పుస్తకాన్ని రచించిన మండల వాసి మేడిశెట్టి రమేష్ బుధవారం సచివాలయంలో సీఎం కేసీఆర్‌ను కలిసి బంగారు తెలంగాణ అనే పుస్తకాన్ని కేసీఆర్‌కు చూయించి ఆయన చేతులమీదుగా విడుదల చేశారు. తెలంగాణ ఏర్పడిననాటి నుంచి ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులపైప్రజలకు ఎలాంటి పథకాలు ఉపయో గపడినాయో అన్నింటినీ జోడించి రచించిన పుస్తకాన్ని చదివిన సీఎం కేసీఆర్ మేడిశెట్టి రమేష్‌ని అభినం దించారు. ఈ పుస్తకాన్ని రచించి కేసీఆర్‌ను కలవడంపై మండల వాసికి కుటుంబ సభ్యులు, మండల ప్రజలు అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కొత్త యాప్

నవతెలంగాణ - తిమ్మాజీపేట

రైతులకు పంట సాగులో వచ్చే సమస్యల పరిష్కారనికి త్వరలోనే కొత్తయాప్‌ని రూపొందిస్తామని డిజిటల్ ఎక్స్టెన్షన్ టీం సభ్యులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న రైతు రైతు వేదికలో నేషనల్ డిజిటల్ ఎక్స్టెన్షన్ టీం సభ్యులు మండల రైతులతో వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన పథకాలు అందుతాయో తెలుసుకున్నారు. వాట్సాప్, యూట్యూబ్ ఫేస్బుక్, తదితర సామాజిక మధ్యమాల ద్వారా వచ్చే సమాచారం గురించి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి సమాచారం అవసర మో ఏవిధంగా సమాచారం వారికి చేరవేయాలో తదితర విషయాల గురించి రైతులను అడిగితెలుసుకున్నారు. అలాగే వ్యవసాయ శాఖ పథకాలు పంటల సాగుకు సంబంధించిన సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులకు పంట సాగు విషయంలో వచ్చే సందేశాలను పరిష్కారం ఇచ్చేలా త్వరలోనే ఒక కొత్త యాప్‌ను రూపొందిస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీ లీలావతి, మార్కెట్ డైరెక్టర్ కవిత, జీవోఐ జెపీ యాదవ్, జేడీ దేవరాజ్, జీడీఎస్ సుజాత, డీడీఏ శైలజ, ఏడీఏ శివానంద్, డీఈవో వెంకటేశ్వర్లు, ఏడీఏ రమేష్‌బాబు, వ్యవసాయ అధికారి కమల్‌కుమార్, విస్తరణ అధికారులు నజునిన్, సాహిత అబ్దుల్లా, శేఖర్, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే గువ్వల

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రంగాపూర్‌లో ఉన్న నిరంజన్ షా వలి దర్గాన్నిఎమ్మెల్యే గువ్వల బాలరాజు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, మైనార్టీ నాయకుడు అమీనోద్దీన్, దర్గాకమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

• రాష్ట్ర అధ్యక్షుడు పీ.రామకృష్ణ



నారాయణపేట టౌన్ : ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, సీఎం కేసీఆర్ విద్యారంగం పట్ల సవతి ప్రేమ, కార్పోరేట్‌లపై తల్లి ప్రేమ చూయిస్తున్నారని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పీ.రామకృష్ణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లోనీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పీడీఎస్‌యూ నారాయణపేట జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అధ్యక్షత వహించగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు ఏమి సాధించారని సంబరాలు చేసుకుంటారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో 2014లో రాష్ట్రం ఏర్పడే నాటికే హేతుబద్దీకరణ పేరుతో 12 వేల పాఠశాలలు మూసివేసారనీ, కేవలం ఇప్పుడు రాష్ట్రంలో 26,074 పాఠశాలలు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఆయా పాఠశాలల్లో దాదాపుగా 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల కొరతతో ప్రభుత్వ విద్యారంగం అస్తవ్యస్తంగా మారిందనీ,ఎప్పటిలాగే అవే సమస్యలు నూతన విద్యార్థులకు దర్శనమిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 4500 కోట్ల పైచిలుకు విద్యార్థుల స్కాలర్షిప్ల ట్యూషన్ ఫీజులు పెండింగ్లో ఉన్నాయన్నారు. విద్యారంగానికి సరిపడా నిధులు లేక ప్రభుత్వ విద్యాసంస్థలు శిథిలావస్థకు చేరాయని తెలిపారు. కొఠారి కమిషన్ సిఫారసు ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలనీ డిమాండ్ చేస్తే గత విద్యా సంవత్సరం కేవలం విద్యారంగంకు 10.8శాతం మాత్రమే కేటాయింపులు జరిగాయి. విద్యారంగానికి సుమారు 4500 కోట్ల రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయాన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పది ఏళ్లలో ప్రభుత్వ యూనివర్సిటీలలో టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం బాధాకరం అన్నారు. యూనివర్సిటీలలో 80 శాతానికి పైగా టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉండడంతో పరిశోధనలు కుంటు పడుతున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బంది లేక ఉపాధ్యాయులు,విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అంటూ నమ్మబలికి ప్రభుత్వ విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తూ,కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న ఈ ప్రభుత్వానికి విద్యార్థులు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. సంబరాలకు కేటాయింపులు చేసే నిధులను విద్యార్థులకు కనీస అవసరాలకు కేటాయించాలని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి అవసరమైన నిధులు కేటాయించాలని,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతు, శ్రీహరి,సహాయ కార్యదర్శి గౌస్, కోశాధికారి వెంకటేష్,జిల్లా నాయకులు విజయ్,మల్లేష్, కురుమూర్తి, చంద్రశేఖర్ తోపాటు తదిదారులు పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

మల్దకల్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు టాక్టర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామంలోని డంపింగ్ యార్డ్, స్మశానవాటికలో, తడి చెత్త , పొడి చెత్త, హరితహారం లో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు వేదికలు, బస్తీ దవఖానా , ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని సర్పంచ్ అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పని ఎప్పుడే గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయి ఆదర్శ గ్రామంగా మారుతాయన్నారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో ఎదురుగా భక్తి దివెండర్ మార్గంలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమతమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ ఎంపీపీ రాజారెడ్డి జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, స్థానిక సర్పంచ్ యాకోబు, మండల పరిధిలోని వివిధ గ్రామంలోని సర్పంచులు,ఎంపీటీసీ,అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జోగులాంబ గద్వాల : ఆర్యవైశ్యుల్లో నిరు పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషనను ఏర్పాటు చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల హమీలో ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హమీని నెరవేర్చాలని కోరుతూ బుధవారం కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతిపత్రం అందజేశారు. ఆర్యవైశ్యుల్లోని పేదల అభ్యున్నతికి కృషి చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి బాలస్వామి,జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనసమితి కన్వీనర్ ఆలూరు బిలకంటి రాము, ప్రధాన కార్యదర్శి చిలు కూ రు రమేష్ , అదనపు ప్రధాన కార్యదర్శి శీను ఉపాధ్యక్షులు నరహరి నగేష్ నరేష్, సునీల్, సాయిప్రకాష్, గద్వాల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అ ధ్య క్షులుఆలూరు బెలకంటి రాము, ప్రధాన కార్యదర్శి నరహరి శ్రీనివా సులు, కోశాధికారి సురేష్, ఉపా ధ్యక్షులు నాగ లతా.రామకృష్ణ, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శరత్ చంద్ర, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నరహరి హనుమంతయ్య ప్రధాన కార్యదర్శి పత్తి.శ్రీహరి, కోశాధికారి అశోక్, ఆవోపా అధ్యక్షులు వీరబాబు, జిల్లా యువ జన సంఘం కోశాధికారి నరహరి శ్రీ కుమార్,నందిమల్ల అశోక్,మురళి,వెంకటస్వామి, చిలుకూరు వెంకటేష్, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, తిరుమ లేష్, రమేష్‌లు పాల్గొన్నారు.

అక్రమ సిలిండర్లపై చర్యలు తప్పవు

ఉండవల్లి : వంట కొరకు ఉపయోగించే సిలిండర్లను వాణిజ్యపరంగా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్ఫోర్స్మెంట్ డీడీ శివలింగం హెచ్చరించారు. బుధవారం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అలంపూర్ చౌరస్తా లోని గ్యాస్ సిలిండర్ల తనిఖీలు చేపట్టారు. ఇంట్లో ఉండాల్సి సిలిండర్లు హొటల్లోనూ దుకాణాల్లో ఉండడంతో గ్యాస్ ఏజెన్సీ దారులపై చర్యలు తీసుకుంటామన్నారు. చౌరస్తాలో తనిఖీలు చేయగా ఎనిమిది సిలిండర్లు అక్రమంగా వాడుతున్నట్లు వెంటనే తొలగించారు. అట్టివారికి వాణిజ్య సిలిండర్లు అందజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం

నర్వ : నర్వ మండల పీఏసీఎస్ నూతన చైర్మన్గా బుధవారం రాయికోడు గ్రామానికి చెందిన ఎల్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మకూరు డీసీ ఓ కోదండ రాములు ఆధ్వర్యంలో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి అనంతరం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాస్ రెడ్డిని ఆయా గ్రామాల డైరెక్టర్లు 9 మంది ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ సొసైటీ పలక వర్గంతో కలిసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ అవకాశాన్ని నాకు ఇచ్చిన మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కి, సొసైటీ పాలకవర్గానికి,మండల ప్రజాప్రతినిధులకు, రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన చైర్మన్ ను ఆయా గ్రామాల రైతులు,సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర నాయకులు పూలమాల, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే జయరాములు, రైతు బంధు నర్వ మండల అధ్యక్షుడు చిన్నయ్య ,ఆయా గ్రామాల డైరెక్టర్లు వివేకానంద రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శేఖర్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి ,మండల నాయకులు దండు అయ్యప్ప,వెంకటేశ్వరరావు, హనుమంత్ రెడ్డి, సుధీర్, డాక్టర్ శంకర్, గడ్డం నరసింహ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలని వినతి



మల్దకల్ : అర్హులైన పేదలందరికీ గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపి తాహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అశోక్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గృహలక్ష్మి కింద ఇంటి నిర్మాణం కోసం రూ. ఐదు లక్షల 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని, మూడు ఎకరాల భూమి , ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పి రెండు పర్యాయాలు ప్రజల ఓట్లతో గెలిచి ఇప్పటివరకు ఎక్కడ కూడా ఇంటి స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇంటి జాగా ఇవ్వాలని లేకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ నర్మదా, సీఐటీయూ మండల కార్యదర్శి ఆర్ గంగన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సామేలు, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎల్కూరు సవారి , నిర్మాణరంగ కార్మికులు ఆంజనేయులు , బుచ్చన్న , దేవదాసు, ప్రభుదాసు , నర్సిములు , వెంకటన్న , బాబు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం

• ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సిద్దాంతకర్త...పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ 12వ వర్ధంతి సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టుక నీది.. చావు నీది.. నడుమ జీవితమంతా తెలంగాణది ఈ నినా దాన్ని నమ్మి ఆచరించిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ సార్ అని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యమ పోరాటమే కా కుండా రాజకీయ ప్రక్రియ కూడా ఆవసరమని కేసీఆర్‌కి మార్గనిర్దేశం చేసిన గురువు అని అన్నారు. చదువుకునే రోజు ల్లోనే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని, తెలంగాణ ప్రాంతప్రజలు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించిన ధీరో ధాత్తుడు అని పేర్కొన్నారు. 1969 లో తెలంగాణ పోరా టంలో పాల్గొన టమే కాకుండా తన 50 ఏండ్ల పోరాట కాలంలో మూడు దశల తెలంగాణా పోరాటాలకు ప్రత్యక్ష సాక్షి జయశంకర్ సార్.యాచించే స్థాయినుంచి.. శాసించే స్థాయికి తెలంగాణ రావాల్సిన ఆవశ్యకతను వివరించడానికి తానే స్వయంగా తెలంగాణాలోని అన్ని ప్రాంతాల్లోనూ పర్యటించి ప్రజల్లో సమర చైతన్యాన్ని నింపిన వ్యక్తి అన్నారు. తెలంగాణా ఆవశ్యకత గురించి తెలంగాణాలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఎన్నో అద్భుత ప్రసంగాలు చేసి ఉద్యమానికి ఊపిరిలూదిన శక్తి అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ కన్న కలలు కేసీఆర్ బీఆర్ఎస్‌తో నెరవేరుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఆస్తులనే కాకుండా తన వ్యకిగత ఆనందాలను సుఖాలను కూడా త్యాగం చేసి తుది శ్వాస విడిచారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ వీ.ఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సంజీవులు, కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షు డు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, ఉపా ధ్యక్షుడు ధర్మనాయుడు, సీనియర్ సిటిజన్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు ,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని బల్గేర గ్రామంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 2వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచ్ బాసు హనుమంతు నాయుడు ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యమ పోరాటమే కాకుండా రాజకీయ ప్రక్రియ కూడా అవసరమని కేసీఆర్‌కి మార్గ నిర్దేశం చేసిన గురువు జయశంకర్ సార్ ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప, పంచాయతీ సెక్రెటరీ సురేష్, ఉప సర్పంచ్ హను మంతు, ఏ ఈ ఓ వంశీ, బాసు నాయుడు, రాజగోపాల్, బాసు గోపాల్, డి ఆర్ నాయుడు, రాజు, రాముడు, అలీ భాషతిమ్మారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





వైభవంగా ఆధ్యాత్మిక దినోత్సవం



మల్దకల్: మండలం కేంద్రంలోని స్వయంభు లక్ష్మీవేంకటేశ్వర స్వామీ దేవాలయం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు భాగంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడి హాజరయ్యారు.ఈ సందర్భంగా వేద పండితులు పూర్ణకుం భంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దేవాలయ ఆవరణంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే హెూమంలో పూర్ణకుంభం వేశారు. అనంతరం ఎంపికైన 9 దేవాలయ అర్చకులకు ఎమ్మెల్యే నియామకపత్రం, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల భాగంలో సీఎం కేసీఆర్ దూప,దీప , నైవేద్యం పథకంను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పల్లెలు ,మండలాలు, నగరాలలో ఉన్న 6441 దేవాల యలకు నెలకు రూ.10వేలు చొప్పున(రూ.6000 అర్చకస్వామికీ రూ. 4000 దీప,దూప నైవేద్యం) ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలి పారు. అన్ని మతాల పడుగలకు సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత కల్పి స్తున్నట్లు పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజక వర్గంలోని రైతాంగ ప్రజలు దినదిన అభివృద్ధితో పాటు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్పూర్తిగా స్వామి వారిని కోరుకు న్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్ ,ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్ , జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపీపీలు వీరన్న రామకృష్ణ నాయుడు, రైతుబంధు మండలం సమితి అధ్యక్షుడు మధు సూదన్‌రెడ్డి , మండల అధ్యక్షుడు వెంకటన్న, ఆలయ కమిటీ చైర్మన్ ప్రహల్లాద రావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, గద్వాల మండలం అధ్యక్షుడు రాముడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు సీతారాం రెడ్డి, సత్యం రెడ్డి, విక్రమ్ సింహ రెడ్డి, చక్రంరెడ్డి, తూం కృష్ణారెడ్డి అజయ్, రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, ఆంజనేయులు చంద్రశేఖర్ రెడ్డి నరేందర్, మధు నాయకి, రంగన్న , తిమ్మరాజు, భాస్కర్ గౌడ్, గోపాల్ రెడ్డి , మహమూద్ ఆలీ , పరుశురాముడు, మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, దేవాదాయ శాఖ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం



నారాయణపేట టౌన్ : నారాయణ పేట పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో ని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పతంజలి యోగ సమితి అధ్యక్షులు సురేష్, భారత్ స్వాభిమాన్ అధ్యక్షులు రాజు లాహెూటి, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ ఎన్. వేంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, రతంగ్ పాండ్ రెడ్డి, సీనియర్ నాయకులు గందె చంద్రకాంత్, కృష్ణమాచారి, సివిల్ సప్లై అధికారి శివప్రసాద్ రెడ్డి ,సీనియర్ డాక్టర్ జయచంద్రమోహన్ పాల్గొని నిత్య జీవితంలో యోగ ద్వారా కలిగే ఉపయోగాలు, అనుభవాలు పంచుకున్నారు. ఈ సదర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగా అనేది దైనందిన జీవితంలో ఒక అలవాటుగా మారాలని కోరారు. అనంతరం ఎస్పీ శీర్షాసనం వేసి చూపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, యోగా సమితి సభ్యులు బాలప్ప,యశ్వంత్, శివ కుమార్, బల్వీర్,ప్రవీణ్, సంజీవ్ రెడ్డి, వెంకటేష్, రాజు, భాస్కర్ సార్, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

యోగా దినోత్సవం సందర్భంగా శ్రీ సాయి స్కూల్‌లో విద్యార్థులకు సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల మాట్లాడుతూ యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని అన్నారు.ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీనా, బాలప్ప, హెచ్.నర్సింహా, సురేష్, హరీష్, సురేందర్‌గౌడ్ , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో ఆయుష్ హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో యోగా సనాలు వేయించి యోగా పైన అవగాహన కల్పించారు.కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి, వైద్యాధికారి, ఫార్మసిస్ట్ , అంగన్వాడీ, ఆశా వర్కర్లు, విద్యార్థులు, గ్రామస్తులు, కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ , ఉపాధ్యాయురాలు శ్వేతా, పంచాయత్ కార్యదర్శి సాయినాథ్, అంగన్వాడీ టీచర్ ఇంద్ర తో పాటు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ .ఎస్ .శశికళ , డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్. ఎస్.కె సిద్ధప్ప గారి ఆధ్వర్యంలో, ""ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగా -2023""(21.6.2023) కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ వెంకటేశ్వర రెడ్డి, మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎస్ స్రవంతి , డాక్టర్ రాజు , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కె. మధుసూదన్ రెడ్డి, సూపరింటెండెంట్ శీనివాసులు, వెంకటేష్ , రామకృష్ణుడు, ప్రేమ్ సాగర్, టీ. నర్సింలు, టీ. వరలక్ష్మి , తిరుమల్ లేశ్ రెడ్డి శ్యాంసుందర్, వినీత్, మాధవి, రామాంజనేయులు, కళ్యాణి , గద్వాల అర్బన్ హెల్త్ సెంటర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అలంపూర్ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సమకూర్తుందని జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత అన్నారు. బుధవారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్ట్ నందు యోగ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కమలాపురం కవిత మాట్లాడుతూ నిత్యం యోగ చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని, షుగర్, బీపీ వంటి సమస్యలను నివారించవచ్చునని, యోగ చేయడం ద్వారా పనిలో ఒత్తిడి తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. రోజు ఉదయం యోగా చేసే విధంగా సమయం కేటాయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్, న్యాయవాదులు ఆంజనేయులు, కిషన్ రావు, వెంకటేష్, మధు, గజేందర్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ చిన్నరాజు, లోక్ అదాలత్ ఇన్చార్జి సాయి తేజ, సిబ్బంది రాధాబాయ్, శర్మ, పురేందర్, భారతి ఉన్నారు.

ఉండవెల్లి : యోగాతోనే ఆరోగ్యం సాధ్యమని వ్యాయామ ఉపాధ్యాయుడు భరత్ కుమార్ అన్నారు. బుధవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోనూ విద్యార్థులకు యోగా చేయించారు.

గట్టు : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో సంక్షేమ గురుకుల పాఠశాలలో యోగా దినోత్సవాన్ని సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. పది నిమిషాలు ధ్యానంలో ప్రతి ఒక్కరూ కూర్చోవాలని అన్నారు. ముందుగా గురుకుల పాఠశాల సిబ్బంది శాలువా, బొకేతో ఆమెకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ సత్యనారాయణ , యునాని డాక్టర్ కమర్జీన్ బేగం , అంగన్వాడీ టీచర్స్ , ఏఎన్ఎం పార్వతి, దోమ వీరన్న , దేవన్న , గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.





ఎక్స్ గ్రేషియ అందజేత : ఎస్పీ



గద్వాల : అనారోగ్యం తో మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు ఎస్పీ కె. సృజన భద్రత ఎక్స్ గ్రేషియ కింద రూ.3,96,630/-లు అందజేశారు. జిల్లా కేంద్రంలో సాయుధ దళ కార్యాలయం లో ఏఆర్ ఎస్సేగా విధులు నిర్వహిస్తున్న పీ. యాదయ్య గత సంవత్సరం ఫిబ్రవరి నెల లో హార్ట్ ఎటాక్‌తో మృతి చెందారు. వారి కూతురు శ్రీదేవి కు భద్రత ఎక్స్ గ్రేషియ కింద 3,96,630(మూడు లక్షల, తొంబై ఆరు వేల, ఆరు వందల ముప్పై రూపాయల చెక్‌ను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుం బాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. బాధిత కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు.ఈ కార్యక్రమములో కార్యాలయ ఏ.ఓ సతీష్, సాయుధ దళ డి. ఎస్పీ శ్రీ ఇమ్మనియోల్, ఆర్.ఐ నాగేష్ , యాదయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలి

నారాయణపేటటౌన్ : పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలని దామరగిద్ద మండలం చాకలివానిపల్లి, ఎల్సాన్‌పల్లి గ్రామాల్లో ప్రజాసంఘాల నాయకులు బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడ కూడ ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు. ఎన్నికల్లో పెదాలకు ఇచ్చిన మాటను విస్మరించారని అన్నారు. ఈ నెల 23న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దామారగిద్ద తాహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు వ్యక్తిగత దరఖాస్తుల తో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్, గోవిందు, లాలప్ప, వెంకటేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీడ్‌పత్తి రైతులపై నిర్లక్ష్యం తగదు

• జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహ



మల్దకల్: సీడ్‌పత్తి రైతులపై నిర్లక్ష్యం తగదని జిల్లా ఉపాధ్యక్షులు వీవీ నరసింహఅన్నారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని మల్దకల్ గ్రామ సమీపంలోని ఎర్ర తెగులు సోకి నష్టపోయిన సీడ్ పత్తి పంటలను తెలంగాణ రైతు సంఘం , సీఐటీయూ కార్మిక సంఘం ఐద్వా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వేల ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని , ఇంత నష్టం జరిగిన జిల్లా ప్రభుత్వ యంత్రా ంగం, వ్యవసాయ అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నడిగడ్డ ప్రాంతంలో జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ నర్మద, సీఐటీయూ నాయకులు సామేలు , రైతులు ఆంజ నేయులు , మల్దకల్లు సుదర్శన్, ఎలేషా , సిద్ది, నరసింహులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల పట్టణానికి చెందిన నిఖితకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రెండు లక్షల ఎల్ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు . కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రంజిత్, నాగన్నరు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

• మండల విద్యాధికారి శివప్రసాద్

ఉండవల్లి : ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని మండల విద్యాధికారి శివప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శ్రద్ధ తో విద్యార్థులకు బోధిం చాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో చదివించి సంతృప్తి చెం దారు. పాఠ్యపుస్తకాలు, దుస్తులతో పాటు నాణ్యమైన విద్య అందించా ల న్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థు లతో కలిసి యోగాలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం. రామకృష్ణారెడ్డి , ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.